నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12

# కంటికి రెప్పలా..
# చంటి పిల్లల సంరక్షణ



**కార్పొరేట్‌ను తలదన్నేలా నవజాత శిశు సంరక్షణ యూనిట్**

- భువనగిరి ఏరియా ఆస్పత్రిలో సేవలు అదుర్స్
- అందుబాటులో అధునాతన పరికరాలు, యంత్రాలు
- పసిరికలు, ఫొటోథెరపీ, శ్వాస సమస్యలకు వైద్యం
- నెలకు 80మంది పసి పిల్లలకు పైగా ట్రీట్‌మెంట్
- పేదలకు రూ.లక్షల్లో తగ్గుతున్న ఆర్థిక భారం
- జిల్లాలో తగ్గిన శిశు మరణాల రేటు

నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, బరువు తక్కువగా ఉన్న లేదా పురిటి సమయంలో ఇన్ఫెక్షన్లు సోకిన శిశువులను కాపాడుకునేందుకు సమైక్య పాలనలో పేదలు నానా తంటాలు పడాల్సి వచ్చేది. ఆస్పత్రుల్లో సరైన సదుపాయాలు లేక కొన్ని సందర్భాల్లో శిశువులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి. స్వరాష్ట్రంలో సర్కారు వైద్య సేవలు ఎంతో మెరుగయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం చంటి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుతున్నది. శిశువుల సంరక్షణ కోసం భువనగిరిలో రూ.40లక్షలతో నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో 24గంటలు సేవలు అందిస్తున్నది. అధునాతన పరికరాలు, యంత్రాలు అందుబాటులోకి తెచ్చి పసిరికలు, ఫొటోథెరపీ, శ్వాస సమస్యలకు ట్రీట్‌మెంట్ చేస్తున్నది. నెలలో సగటున 80మందికి పైగా చిన్నారులకు చికిత్స అందిస్తున్నది. ఫలితంగా పేదలపై రూ.లక్షల్లో ఆర్థిక భారం తగ్గుతున్నది. జిల్లాలో నవజాత శిశు మరణాల రేటు సైతం తగ్గుముఖం పట్టింది.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ)

భువనగిరి ఏరియా ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో శిశువుకు చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

మధ్య పేజీల్లో..

## ప్రతిపక్షాల దిమ్మ తిరిగేలా
# అభివృద్ధి చేశాం

2లో..



యాదగిరిగుట్ట : మాసాయిపేటలో రూ.1.10కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

- 60 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి
- కాంగ్రెస్, బీజేపీ నాయకులను నిలదీయండి
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

# ప్రజా సంక్షేమమే ధ్యేయం



చౌటుప్పల్‌లో మినీ ట్యాంక్‌బండ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- బీఆర్‌ఎస్‌తోనే చౌటుప్పల్ అభివృద్ధి
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- చౌటుప్పల్, ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

6లో..



లబ్ధిదారుకు డబుల్ బెడ్రూమ్ ఇంటి పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- సొంతింటి కల సాకారం చేసిన సీఎం కేసీఆర్
- ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలి
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- 444 మందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ

3లో..

## సోలిపురం వంతెనకు
# ₹4 కోట్లు

**తీరనున్న వాగు కష్టాలు**

- నెరవేరుతున్న ఎన్నికల హామీ
- దశాబ్దాల ఇక్కట్లకు మోక్షం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

6లో..

మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి. తాజాగా మునుగోడు మండలంలోని సోలిపురం గ్రామస్తుల దశాబ్దాల కల అయిన వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కృషితో రూ.404.50లక్షలు మంజూరు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల నాటి ఇబ్బందులను తీర్చిన సర్కారుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

– మునుగోడు, అక్టోబర్ 7